మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# పాలమూరును నాశనం చేసింది కాంగ్రెస్సే..!




- గద్వాలను గబ్బు పట్టిచ్చింది ఎవరు..
- తెలంగాణను ఆంధ్రాలో కలిపి ఆగం చేసింద్రు..
- కాంగ్రెస్‌ను బంగాళాఖాతంలో విసిరేయండి..
- ధరణి లేకుండే రైతులకు ఇబ్బందులే..
- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతుబంధు ఉండదు..
- అభ్యర్థుల గుణగణాలను చూసి ఓటేయండి..
- దేవరకద్ర, మక్తల్, నారాయణపేట, గద్వాల ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్
- లక్షలాదిగా తరలివచ్చిన అశేషజనం



**మహబూబ్‌నగర్ బ్యూరో, గద్వాల ప్రతినిధి, నారాయణపేట ప్రతినిధి, నవంబర్ 6, ప్రభాతవార్త :** పాల మూరు జిల్లా అంటే గతంలో పాలుగారిన జిల్లా అని, సమైక్య రాష్ట్రంలో ఈ జిల్లాను అదోగతి పట్టించారని పాలమూరును నాశనం చేసిందే కాంగ్రెస్ పార్టీ అని బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ఫైర్ అయ్యారు. ఉమ్మడి మహబూబ్‌నగర్‌జిల్లాలోని దేవరకద్ర, మక్తల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల నియోజకవర్గాల్లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ ప్రసంగించారు. సీఎంలు దత్తత తీసుకున్నా పాలమూరు గతి మారలేదని, వల వల ఏడ్చి వలసపోయి చాలా బాధలు అనుభవించామని గుర్తు చేశారు. మరి ఆనాడు ఏ పార్టీ అయినా పట్టించుకున్నదా.. ఇక్కడ గంజి కేంద్రాలు, అంబలి కేంద్రాలు పెట్టించే గతి పట్టించింది ఏ పార్టో ఆలోచించాలని సీఎం ప్రజలను కోరారు. ఉన్న తెలంగాణను ఊడగొట్టి, 50ఏండ్లు గోస పెట్టిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. తెలంగాణను ఆంధ్రప్రదేశ్‌లో కలిపి సమైక్య పాలకులు, మన ప్రాజెక్టులను రద్దు చేసింద్రని ఆవేదన వ్యక్తం చేశారు. బచావత్ ట్రిబ్యునలర్ 1974లో నది నీళ్ల పంపిణీ చేస్తే ఆనాడు తెలంగాణ ప్రాంత మంత్రులు పాలమూరుకు నీళ్లెన్ని అని ఒక్క మాట మాట్లాడలేదన్నారు. బచావత్ ట్రిబ్యునల్ రిఫర్ చేసినా పాలమూరుకు గత పాలకవర్గాలు ఒక్క ప్రాజెక్టు కూడా నిర్మాణానికి ముందుకు రాలేదన్నారు.

ఈ ప్రాంతం ఆంధ్రప్రదేశ్‌లో కలువకపోతే బాగుపడుతుండే అని, ఈ ప్రాంతం నుంచి శారెడు నీళ్లు కావాలని కూడా ఎవరు అడుగుతలేరరని మాకే బాధ అయితుందని, 17టీఎంసీలతో జూరాల ప్రాజెక్టుకు మంజూరు చేసింది. దాన్ని కూడా గత పాలకులు కట్టలే ముట్టలే అని దుయ్యబట్టారు. తర్వాత తెలంగాణ బిడ్డ అంజయ్య ముఖ్యమంత్రి అయ్యాక శంకుస్థాపన చేస్తే ప్రాజుక్టుకు అడుగులు పడ్డాయన్నారు. కర్ణాటకు చెల్లించాల్సిన నష్టపరిహారం డబ్బులు చెల్లించకుండా కాలయాపన చేయడంతో 9టీఎంసీలకే పరిమితం అయ్యిందన్నారు. 2001లో గులాబీ జెండా ఎగిరేవరకు ప్రాజెక్టుకు పూర్తి కాలేదని, జూరాల నుంచి రైతులకు నీళ్లివ్వలేదన్నారు.

గద్వాల చరిత్ర చాలా గొప్పదన్నారు. కృష్ణా, తుంగభద్ర నదుల నడుమ ఉన్న నడిగడ్డ ప్రాంతాన్ని కరువు సీమగా ఆగం చేసిన పార్టీ కాంగ్రెస్ అని ఆరోపించారు. ఆర్డీఎస్ కాలువను ఆగం చేసింది ఎవరో, ఉమ్మడి రాష్ట్రంలో ఇక్కడి మంత్రులు ఎలా పని చేశారో ప్రజలకు తెలుసన్నారు. గద్వాలను గబ్బు పట్టించిన గబ్బు నాయళ్లు ఎవరో ప్రజలకు తెలుసని అదికాంగ్రెస్ నాయకులే అని పేర్కొన్నారు. వాల్మీకి బోయలు మన వద్ద అధికంగా ఉంటారని, ఆంధ్రాలో వాల్మీకి బోయలు ఎస్సీ జాబితాలో ఉంటే మన వద్ద మాత్రం బీసీలుగా ఉంటున్నారని చెప్పారు. వాల్మీకీలను మన వద్ద బీసీలో చేర్చింది కాంగ్రెస్ ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి అని గుర్తు చేశారు. వాల్మీకి బోయలను ఎస్సీల్లో చేర్చాలని అసెంబ్లీలో తీర్మాణం చేస్తే మోడీ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. 2004లో తెలంగాణ ఇస్తామని చెప్పి పొత్తు పెట్టుకొని మళ్లీ కాంగ్రెస్ ధోకా చేసిందన్నారు. వైఎస్ రాజశేఖర్ ఎట్లా చేస్తే అట్లా ఆటాడారు ఆనాడు.. కానీ కేసీఆర్ మొండి పట్టుతో కేసీఆర్ సచ్చుడో, తెలంగాణ వచ్చేడో ఏదో తేలాలని నిర్ణయించుకొని ఆమరణ దీక్ష చేపడితే 14ఏండ్ల పోరాటం అనంతరం వందలాది విద్యార్థుల ప్రాణత్యాగం వల్ల తెలంగాణ వచ్చిందన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత ఏం మార్పు జరిగిందో ప్రజలకంతా తెలుసన్నారు. గతంలో పాలమూరు ఎంట్లుండే ఇప్పుడు ఎట్లుందో ప్రజలు గమనించాలన్నారు. పెండింగ్ ప్రాజెక్టులను ఈ జిల్లా మంత్రులు లక్ష్మారెడ్డి, నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ పట్టుబట్టి రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చారన్నారు. నెట్టెంపాడు, భీమా, కేఎల్ఐ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి సాగునీరందించామన్నారు. కోయిల్‌సాగర్ కూడా పట్టుబట్టి ఎమ్మెల్యే ఆల పూర్తి చేయించాడని చెప్పారు. తక్కువ భూములు ముంపునకు గురయ్యేలా, ఎక్కువ నీళ్లు ఉండేలా కర్వెన ప్రాజెక్టును డిజైన్ చేశామని చెప్పారు. కొన్ని నెలల్లోనే కర్వెన ప్రాజెక్టు పూర్తి 70వేల ఎకరాలకు నీళ్లొస్తాయన్నారు. దేవరకద్ర నియోజకవర్గంలో లక్షా 50వేల ఎకరాలకు సాగునీరందిస్తామన్నారు.

కులం పిచ్చితో ఒకడు, మతం పిచ్చితో ఒకడు తిరుగుతున్నారని ఓట్ల కోసం వచ్చే వారికి ప్రజలే బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. పీసీసీ అధ్యక్షుడు రేవంతరెడ్డి రైతులకు 3గంటల కరెంటు చాలనడం ఎంతవరకు సమంజసం ప్రజలే ఆలోచించాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణి తీసేస్తామంటున్నారని, ధరణి వల్ల రైతులకు ఎంత లాభం ఉందో ఒకసారి ఆలోచించాలన్నారు. దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా రైతుకే హక్కులు కల్పించామని, రైతు వేలి ముద్ర వేస్తే తప్పా ఆయన భూహక్కులు ఇంకొకిరికి మారవన్నారు. నేడు ధరణి వల్లే రైతుబంధు డబ్బులు, పంట అమ్మిన డబ్బులు నేరుగా రైతుల ఖాతాల్లోనే పడుతున్నాయన్నారు. అలాంటి ధరణి తీసేస్తామంటున్న కాంగ్రెస్ దద్దమ్మలకు ప్రజలే గుణపాఠం చెప్పాలన్నారు. అభ్యర్థుల గుణగణాలను చూడాలని, పార్టీ గత చరిత్ర, భవిష్యత్తును చూసి ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు.

**సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ..**

**గద్వాల చరిత్ర చాలా గొప్పది..**

**గద్వాల ప్రతినిధి నవంబర్ 6 ప్రభాతవార్త :** వాల్మీకి బొయలను నిండా ముంచినది, వాల్మీకి జీవితాలను ఆగం చేసినది నీలం సంజీవరెడ్డి. ఎస్టీలో ఉన్న ఈ వాల్మీకి బిడ్డల్ని బీసీలకు మార్చాడు. వాల్మీకి బోయల బతుకులను వాళ్ల హక్కులను కాల రాసిన వ్యక్తి నీలం సంజీవరెడ్డి, అంతేకాదు ఎస్సీ కులాల్లో ఉన్న అనేక సంచార జాతులను వడ్డేర కలాన్ని కూడా ఆగం చేసింది నీలం, అలంపూర్‌లో నీలం సంజీవరెడ్డి వారసుడంటు తిరుగుతున్న వ్యక్తి అలంపూర్

– మిగతా4లో..



ఆశీర్వాద సభలో పాల్గొన్న ప్రజలు



మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్రలో..



జోగులాంబ గద్వాల జిల్లాలో..




మక్తల్ నియోజకవర్గంలో..



నారాయణపేట జిల్లాలో..

## కల్వకుర్తిలో నామినేషన్ దాఖలు చేసిన కసిరెడ్డి

**కల్వకుర్తి, నవంబర్ 06 ప్రభాతవార్త:** కల్వకుర్తి నుంచి కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేస్తున్న కసిరెడ్డి నారాయణరెడ్డి సోమవారం ఉదయం ఎలాంటి అంగు అర్భాటాలు లేకుండా నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ దాఖలుకు సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్‌రెడ్డి, జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పార్టీ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, ఆమనగల్లు ఎంపీపీ అనిత విజయ్‌లతో కలిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనునాయక్‌కు నామినేషన్ పత్రాలను సమర్పించారు. నామినేషన్ దాఖలుకు ముందు కసిరెడ్డి నారాయణరెడ్డి కడ్తాల్ మండలంలోని మైసిగండి మైసమ్మ దేవాలయం, కల్వకుర్తి పట్టణంలోని హనుమాన్ దేవాలయం, ముస్లిం దర్గాల వద్ద ప్రత్యేక ప్రార్ధనలు, అదే విధంగా తెలంగాణ తల్లి విగ్రహానికి, పైలాన్‌లకు పూలమాలలు వేసి అనంతరం నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.




నామినేషన్ దాఖలు చేస్తున్న దృశ్యం

## అచ్చంపేట ప్రజలు గులాబి వైపే...

- పల్కపల్లిలో ముఖ్య కార్యకర్తల సమావేశం
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజు



సమావేశంలో మాట్లాడుతున్న గువ్వల బాలరాజు

**అచ్చంపేట, నవంబర్ 06 ప్రభాతవార్త:** అచ్చంపేట ప్రజలందరు గులాభి వైపే ఉన్నారని, రానున్న ఎన్నికల్లో కలిసి కట్టుగా పనిచేసి 3వ సారి అచ్చంపేట గడ్డపై గులాభి జెండాను ఎగురవేయడానికి సిద్ధంగా ఉన్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజు అన్నారు. సోమవారం అచ్చంపేట మండల పరిధిలోని పల్కపల్లి గ్రామంలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి రాష్ట్ర ప్రభుత్వం 9 సంవత్సరాల్లో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ మరోసారి అధికారంలోకి వస్తే చేయనున్న అభివృద్ధి పనులను వివరించి హ్యాట్రిక్ సాధించే విధంగా కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అందుబాటులో ఉన్నాయని, ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఏదో ఒక పథకం ద్వారా ప్రతి ఒక్కరు లబ్ధి పొందారని, ఆ విషయాలను గుర్తు చేసి సీఎం కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు కలిసికట్టుగా పనిచేద్దామని ఆయన సూచించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం నాణ్యమైన విద్య, వైద్యం అందించేందుకు అహర్నిశలు కృషి చేస్తూ అచ్చంపేటలో 100 పడకల ఆసుపత్రి, గురుకులాల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు మండలానికో గురుకులాన్ని ఏర్పాటు చేశామని ఆయన గుర్తు చేశారు. 9 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలోనే అచ్చంపేట అభివృద్ధి సాధ్యమైందని, కాంగ్రెస్ పాలనలో అభివృద్ధికి నోచుకోలేదన్నారు. 60 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని విధాలుగా వెనుకబడి ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలతో ప్రజలు బాగుపడలేదని, నాయకులే అభివృద్ధి చెందారని, మరోసారి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రం అదోగతి పాలవుతుందని ఆయన పేర్కొన్నారు. జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా నిలువాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నర్సింహ్మగౌడ్, సాయిరెడ్డి తదితరులు ఉన్నారు.

# తండాలను పంచాయతీలు చేసింది సీఎం కెసిఆరే..

- కాంగ్రెస్ పాలనలో గిరిజనులకు తీరని అన్యాయం
- ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ రైతుబంధును ఆపించింది
- మహబూబ్‌నగర్ రూరల్ మండలంలో ఎన్నికల ప్రచారంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 06 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పాలనలో గిరిజనులకు తీరని అన్యాయం జరిగిందని స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి ఎంతో వెనుకబాటుకు గురైన తండాలను గ్రామ పంచాయతీలులు చేసింది సీఎం కెసిఆర్ అని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. మహబూబ్‌నగర్ రూరల్ మండలం రేగడి గడ్డ తండా, మాచన్‌పల్లి తండా, వెంకటాపూర్ గ్రామాల్లో మాజీ మంత్రి పి. చంద్రశేఖర్‌తో కలిసి మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన రోడ్ షోలలో మంత్రి ప్రసంగించారు. తెలంగాణలో రైతులు బాగుపడడం చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి రైతుబంధును ఆపించిందని మంత్రి తెలిపారు. రైతుబంధు, దళితబంధు, బిసి బంధు సహా అన్ని సంక్షేమ పథకాలు డిసెంబర్ 3 తర్వాత తిరిగి ప్రారంభమవుతాయన్నారు. స్వాతంత్రం ఏర్పడిన తర్వాత గిరిజనుల సంక్షేమం కోసం పాటుపడ్డది సీఎం కెసిఆర్ ఆధ్వర్యంలోని తెలంగాణ ప్రభుత్వం మాత్రమేనని ఆయన తెలిపారు. తండాలను గ్రామ పంచాయతీలు చేసిన సీఎం కెసిఆర్‌కు మరోసారి గిరిజనులంతా అండగా ఉండాలని కోరారు. ఒక్క వెంకటాపూర్ గ్రామానికి రైతుబంధు కింద రూ. 5.53 కోట్ల సాయం అందించామని రైతులను ఆదుకుంటున్న రైతుబంధును కాంగ్రెస్ నాయకులు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి ఆపారని మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. డిసెంబర్3 తర్వాత అన్ని పథకాలు తిరిగి ప్రారంభమవుతాయని రైతుబంధు ఎకరాకు రూ. 16 వేలు వస్తుందని తెలిపారు. ఆసరా పింఛన్లు కూడా రూ. 5016, రూ.6016కు పెంచుతామన్నారు. పేదలకు అండగా నిలిచే బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించేలా చూసే బాధ్యత ప్రజలపై ఉందన్నారు. మాజీ మంత్రి పి. చంద్రశేఖర్, జిల్లా గ్రంథాలయాల సంస్థ అధ్యక్షులు రాజేశ్వర్‌గౌడ్, ఎంపిపి సుధాశ్రీ, జడ్పీటిసి వెంకటేశ్వరమ్మ, రవిందర్‌రెడ్డి, ముడా డైరెక్టర్ ఆంజనేయులు, వైస్ ఎంపిపి అనిత పాండురంగారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



ప్రచారంలో పాల్గొన్న ప్రజలు

# భవిష్యత్తును తీర్చిదిద్దడమే కాంగ్రెస్ లక్ష్యం...

- కల్వకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, నవంబర్ 05 ప్రభాతవార్త:** భవిష్యత్తును తీర్చిదిద్దడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం కల్వకుర్తిలో సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్‌రెడ్డి, జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పార్టీ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, ఆమనగల్లు ఎంపీపీ అనిత విజయ్‌లతో కలిసి కసిరెడ్డి నారాయణరెడ్డి నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కసిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సోనియమ్మ ఇచ్చిన 6 గ్యారెంటీలను అద్భుతంగా అమలు చేస్తామని, కల్వకుర్తి ప్రాంత ప్రజలు ఆదరించి అవకాశమిచ్చి కల్వకుర్తిని అభివృద్ధి చేసుకోవాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలు నిజాం నియంత పాలనలా ఉందన్నారు. ఒక్కసారి అవకాశమివ్వాలని, అభివృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపిస్తానన్నారు. రాష్ట్రంలో సాధించుకున్న నిరుపేదలకు రేషన్‌కార్డులు, డబుల్ బెడ్‌రూంలు, ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడెకరాలు ఇవ్వకుండా మాటల గారడితో మాయ చేసి గెలిచిన తర్వాత కేసీఆర్ మాత్రం వారి కుటుంబానికి అన్ని ఉద్యోగాలు కల్పించుకొని రాష్ట్రాన్ని పదేళ్ల పాటు పాలించారని ఎద్దేవా చేశారు. కల్వకుర్తి ప్రాంతం వైద్య రంగం పూర్తిగా వెనుకబడిపోయిందని, గత 50 సంవత్సరాల క్రితం నిర్మించిన భవనంలోనే ఇప్పటికి ఆసుపత్రి కొనసాగుతుందని, వర్షకాలం వచ్చినప్పుడు పై నుంచి నీరు రావడం, పెచ్చులు సైతం ఊడి పడుతున్నాయన్నారు. 100 పడకల ఆసుపత్రిని నిర్మిస్తానని ఇచ్చిన హామీ నీటి మూటలుగానే మిగిలిపోయిందన్నారు. సీఎం కేసీఆర్ హామీలు ఇవ్వడం, ప్రజలు వాటిని నమ్మి మోసపోవడం పరిపాటిగా మారిపోయిందని, ఈ సారి అలా కాకుండా ప్రజలు మేల్కొని సీఎం కేసీఆర్ చేస్తున్న మోసాలను గ్రహించి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలన్నారు. నామినేషన్ దాఖలుకు ముందు మైసిగండి మైసమ్మ ఆలయంలో, కల్వకుర్తి పట్టణంలోని హనుమాన్ దేవాలయంలో, దర్గాలో ప్రత్యేక పూజా, ఫాతిహా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు, మౌలానాలను కసిరెడ్డి నారాయణరెడ్డిని ఆశీర్వదించి శాలువాలతో సన్మానించి నామినేషన్‌కు పంపించారు. కార్యక్రమంలో వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, సిల్వర్‌జూబ్లీ క్లబ్ అధ్యక్షులు చింతల వెంకటరమణారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ షాన్‌వాజ్‌ఖాన్, మాజీ జెడ్పీటీసీ అశోక్‌రెడ్డి, కౌన్సిలర్ ఏజాస్, గోరటి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు గోపిరెడ్డి రాంరెడ్డి, మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి, కుడుముల చంద్రకాంత్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, జమ్ముల శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.




నామినేషన్ అనంతరం మీడియాతో మాట్లాడుతున్న కసిరెడ్డి



దర్గాలో ప్రత్యేక ఫాతిహాలో కసిరెడ్డి నారాయణరెడ్డి

## కర్వెనతో సస్యశ్యామలం చేస్తాం..

### ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 06 ప్రభాతవార్త :** దేవరకద్ర నియోజక వర్గంలో దాదాపు అన్ని స్థానిక సంస్థలన్నింటిని భారసాకే అప్పగించారంటే ఇక్కడి ప్రజానీకానికి కెసిఆర్ మీద ఏ స్థాయిలో అభిమానం ఉందో అర్థం చేసుకోవచ్చని దేవరకద్ర బిఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. దేవరకద్రలో 30చెక్‌డ్యామ్‌లు నిర్మించి ఎక్కడి నీటిని అక్కడే ఒడిసిపట్టి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తున్నామన్నారు. కరివెన కురుమూర్తి రాయలిఫ్ట్‌ను నిర్మించి జిల్లాలోని ప్రతిఎకరానికి నీరందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నియోజకవర్గంలో రెండు మున్సిపాలిటీలకు జాతీయస్థాయి అవార్డులు వచ్చాయని, కోయిల్‌సాగర్ కట్టి 60ఏళ్లు అయిన గ్రావిటీ కెనాల్ ద్వారా నీళ్లందించవచ్చనే సోయి కూడా గత పాలకవర్గాలకు లేకుండే ఇప్పుడు మేము ఆ ప్రయత్నాన్ని ప్రారంభించడం వల్ల దాదాపు 10గ్రామాలకు లబ్ధి జరుగుతోందని తెలిపారు. 100 కోట్ల నిధులతో కెఎల్ఐ ద్వారా నీరు అందించడం వల్ల నియోజకవర్గంలో 98,900 ఎకరాలు సాగు యోగ్యంలోకి వచ్చాయని, కరివెన ద్వారా మరో 50 వేల ఎకరాలకు నీరందించబోతున్నామన్నారు. ఆయిల్‌పామ్ కంపెనీ, 500కోట్ల పెట్టుబడితో కోజెంట్ పరిశ్రమ తన ఉత్పత్తులను మరింత విస్తరించిందని గత మ్యానిఫెస్టోలోని అంశాలన్నింటిని 95 శాతం పూర్తి చేశామని వెల్లడించారు. దేవరకద్ర బ్రిడ్జి నిర్మాణానికి కూడా కేంద్రం సహకరించకపోవడంతో సీఎం కెసిఆర్‌ను విజ్ఞప్తి చేసి రాష్ట్ర ప్రభుత్వగ్రాంట్‌తో బ్రిడ్జిని పూర్తిచేయాల్సి వచ్చిందన్నారు. నియోజకవర్గంలో 44వేల పింఛన్లు, 4వేల డబుల్ బెడ్‌రూములు, 1200ల మందికి దళితబంధు, 93వేలమంది రైతులకు రైతుబంధు ఇచ్చామని, ప్రజల 40ఏళ్ల కల సిసి కుంట, కురుమూర్తి మధ్యన ఊకచెట్టు వాగుపై రూ.41కోట్ల వ్యయంతో కాజ్‌వే బ్రిడ్జి, బిటిరోడ్డును నిర్మాణాన్ని పూర్తి చేసుకున్నామని, ప్రజలు గతంలో కంటే భారీ మెజార్టీతో ఆశీర్వదిస్తారని విశ్వాసం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఈవీఎంలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

### గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**గద్వాల ప్రతినిధి నవంబర్ 6 ప్రభాతవార్త :** పోలింగ్ రోజు సాధారణ ఎన్నికలలో వినియోగించే ఈవీఎంలపైపూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పిఓ, ఏపిఓ, ఓపిఓలకు ఆదేశించారు. సోమవారం ఉదయం ఎంఏల్‌డి కళాశాలలో పిఓ, ఏపిఓ, ఓపిఓలకు ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణా కార్యక్రమాల్లో శిక్షణ పొందిన పిఓ, ఏపిఓ లు పోలింగ్ బూత్‌లలో సమర్ధవంతంగా ఎన్నికల నిర్వహణ చేపట్టాలని సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లచే నివృతి చేసుకోవాలని హితవు పలికారు. శిక్షణ తరగతులను అర్థం చేసుకుని ఎన్నికల విధులకు సంభందించిన అన్ని అంశాలపై పరిపూర్ణమైన అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనల గురించి స్పష్టంగా తెలుసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో ఈవీఎంల వినియోగంపై పూర్తి అవగాహన కలిగ ఉండాలన్నారు. ఈవీఎంల కనెక్ట్ నుండి వాటిని వాడే విధానం పై పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోలింగ్‌నాడు ఉదయం 6 గంటలకు మాక్ పోల్ నిర్వహించి క్లోజ్ రిజల్ట్ క్లియర్ బటన్ (సిఆర్‌సి) అయ్యేదాకా పరిశీలించి తదుపరి పోలింగ్ మొదలు పెట్టాలన్నారు. ప్రతి ఒక్కరు ఫారం 12లను పిలప్ చేసి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఓ, ఏపిఓ, ఒపిఓలు మాస్టర్ ట్రైనర్స్ తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్



పాల్గొన్న అధికారులు

## తూర్పు గార్లపాడు రాజోలి మండలంలోని ఎన్నికల ప్రచారం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్



**అలంపూర్ నవంబర్ 6 ప్రభాతవార్త :** 6 గ్యారెంటీల మరియు తుమ్మిళ్ల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు గురించి గడపగడపకు విమర్శిస్తు న్నారు. తెలంగాణ బడుగు,బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ గురించి ప్రకటించారు పథకాల గ్యారెంటీ కా ర్డులను పంపిణీ చేస్తూ ప్రజలకు వివరించా రు.రాష్ట్రంలోని పేద ప్రజలకు అండదండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని, ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వంద రోజుల్లో గ్యారెంటీ కార్డులో చెప్పిన ప్రకారంగా హామీలు అన్ని అమలు చేస్తుందని మహాలక్ష్మి పథకం ప్రతి నెల రూపాయలు 2500,లు 500కి గ్యాస్ సిలిండర్ ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం. రైతు భరోసా పథకం కింద ప్రతి రూ.15000లు రూ 12000,కౌలు రైతులకు వ్యవసాయ కూలీలకు వరి పంటకు రూపాయల 500 బోనస్. గృహజ్యోతి పథకం ప్రతి ఇంటికి అవసరాలకు 200యూని ట్లు ఉచితవిద్యుత్,ఇందిరమ్మ ఇంటిపథకం ఇంటిస్థలం,గృహ నిర్మాణానికి 5లక్షలు అందించను న్నారు.యువ వికాస పథకం కింద ప్రతి విద్యార్థికి ఐదు లక్షల విద్యా భరోసా కార్డు, చేయూత పింఛన్ ఆసరా పెన్షన్ 4000/రూపాయలకు పెంపు కల్పించిందని తెలియజేశారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని ఆదరించండి అవకాశం ఇవ్వండి..

**ఉప్పునుంతల,నవంబరు 06 ప్రభాతవార్త :** రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాం గ్రెస్ పార్టీ ఆదరించి, అచ్చంపేట ఎమ్మెల్యేగా డా. చిక్కుడు వంశీకృష్ణను గెలిపించుకోవాల ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలపై ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించారు. బిఆర్ఎస్ ఇ స్తున్న ఎన్నికల హామీలను ప్రజలు నమ్మే ప రిస్థితిలో లేరని ఆయన అన్నారు. గడప గడ పకు కాంగ్రెస్ ప్రచార కార్యక్రమాలను నిర్వ హించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రా గానే ఆరు గ్యారంటీలను అమలు పరుస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సింగిల్ విండో కార్య క్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డితో పాటు, స్థానిక నేతలు మేకల రామచంద్రయ్య, కట్ట శ్రీనివాస్‌రెడ్డి,సింగిల్‌విండో డైరెక్టర్ ఆలూరి శ్రీనివాసులు పాల్గొన్నారు.



## ఆరు పథకాలే పేదల జీవితాలకు గ్యారంటీ..

**బిజినేపల్లి,నవంబరు 06 ప్రభాతవార్త :** కాం గ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు పథకాలే పేదల జీవితాలకు గ్యారంటీ అని మండల అధ్య క్షుడు కూచుకుళ్ల సుహాసన్‌రెడ్డి అన్నారు. గంగారం గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కూచుకుళ్ల రాజేష్ తరపున సు హాసన్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సబ్బండ వర్గాల కలిసికట్టుగా పోరాడి తెచ్చుకున్న తెలంగాణ సమాజాన్ని అన్ని రంగాల్లో వెనకకు పంపించారని విమ ర్శించారు. భూములు ఒకరికే ఉండాలి, గొర్రెలు ఒకరికే ఉండాలి లాంటి రాచరికపు ఆలోచనలతో ఇన్నాళ్లు ప్రజలకు అనుకూలంగా లేని పరిపాలన చేసి తెలంగాణను విచ్చిన్నం చేశారని విమర్శిం చారు. కాంగ్రెస్ పార్టీ మహాలక్ష్మి, రైతుభరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత పథకాలతో పేదల జీవితాలకు వెలుగులు వస్తాయని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేసి పేదల జీవితాల్లో వెలుగులు తెచ్చుకుందామని కోరారు. కార్యక్రమంలో బిజినేపల్లి మండల అధ్యక్షు డు కూచుకుళ్ల సుహాసన్‌రెడ్డి, గంగారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండ్లపల్లి హరీష్‌రెడ్డి, వీరేందర్, శ్రీనివాసులు, రాజేందర్‌రెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి..

**నవాబ్‌పేట,నవంబరు 06 ప్రభాతవార్త :** మండలంలో తీగలపల్లి, సిద్దోటం గ్రామంలో సోమవారం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రచారం నిర్వహించారు. ఆయనకు ప్రజలు అపూర్వ స్వాగతం పలికా రు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోనే ఏ నాయకుడికి సాధ్యం కాని రీతి లో మన ముఖ్యమంత్రి కెసిఆర్ రైతుబంధు, రైతుభీమా, దళితబంధు, బిసి బంధు, గృ హలక్ష్మి లాంటి ఎన్నో పథకాలను అమలుప రుస్తూ దేశానికి ఆదర్శంగా నిలిచారు. తెలం గాణలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడకూడా లేవని తెలిపారు. కాం గ్రెస్‌ను నమ్మి ఓటేసిన కర్ణాటక రైతులు ఇవాళ రోడ్డున పడ్డారన్నారు.కాంగ్రెస్ పాలనలో కర్ణాటకలో కరెంటు లేదు, సాగునీళ్ల లేవు, పట్టించుకునేవాడు లేడు, అలాంటి కాంగ్రెస్‌ను నమ్మి మోసపోతే గోసపడతామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మీ ముందర రనే ఉన్నాయి. వచ్చే 5 ఏళ్లలో అమలు చేయబోయే పథకాలు మ్యానిఫెస్టోలో పేర్కొనడం జరిగిందని, వాటి అమ లుకు కట్టుబడి ఉన్నామని అన్నారు. మంచి చేసే ప్రభుత్వానికి అండగా ఉండాలని అన్నారు.



## నార్ల బండ తండ, పుల్గర్ చర్లలో కొల్లాపూర్ పరివర్తన యాత్ర

**వీపనగండ్ల,నవంబర్ 7,ప్రభాతవార్త :** వీపనగండ్ల మండల పరిధిలోని నాగర్లబండ తండా,పుల్గర్ చర్ల గ్రామాలలో కొల్లాపూర్ పరివర్తన్ యా త్ర కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బీజే పీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు,కొల్లాపూ ర్ నియోజకవర్గ ఇంచార్జి ఎల్లేని సుధాకర్ రావు పాల్గొని మాట్లాడుతూ,నాకు ఒక్కసారి అవకాశం ఇవ్వండి,కొల్లాపూర్‌ని అభివృద్ధి చే స్తానని చెప్పడం జరిగింది.కొల్లాపూర్ అభి వృద్ధి కోసం మీ కోసం,మీసమస్యల పరిష్కా రం కోసం,మీ పిల్లల భవిష్యత్తుకోసం నాకు ఉన్న ఉద్యోగాన్ని త్యాగం చేసి మీలో ఒకడి గా నిత్యం ప్రజాక్షేత్రంలో పోరాడుతున్నానని మీరు ఆశీర్వదించి ఎన్నికలలో నన్ను ఎమ్మెల్యేగా గెలి పిస్తే కొల్లాపూర్‌ను విద్య,వైద్య,రవాణా,ఉపాధిరంగాలతో పాటు అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి తెలం గాణ రాష్ట్రంలోనే నెం.1.నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని అన్నారు.ఈ కార్యక్రమంలో కొల్లా పూర్ అసెంబ్లీ ఇన్చార్జి మేకల శ్రీనివాస్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్,మండల అధ్యక్షుడు రాకేష్,మండల ప్రధాన కార్యదర్శి ఆవుల నారాయణ,బీజేపై మండల నాయకులు శివ,రాష్ట్ర జిల్లా, మండల,వివిధ మోర్చాల నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలుపెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు జరగాలి..

### గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

**బిజినేపల్లి,నవంబరు 06 ప్రభాతవార్త :** ప్రతి గర్భిణీ ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవించే విధంగా ఆశా కార్యకర్తలు గర్భిణీలను ప్రో త్సహించాలని డా.బి. శ్రీకాంత్ సూచించారు. లట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ఆశా కార్యకర్తలకు నెలవారి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. డా. బి శ్రీకాంత్ మాట్లాడుతూ అప్పుడే పుట్టిన నవజాత శిశువు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఆశా కార్యకర్తలు పరిశీలించాలని సూచించారు. పు ట్టిన బిడ్డకు అంగవైకల్యం ఉంటే వెంటనే ఆసుపత్రి వైద్యులకు తెలి యజేయాలన్నారు. శిశువుకు శ్వా సకోశ వ్యాధులు, పసిరికలు ఉన్నాయా లేదా చిన్నపిల్లల ప్రత్యేక వైద్యులకు చూయించి నిర్ధారిం చుకోవాలని తెలిపారు. అనంతరం గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. జిల్లా పబ్లిక్ హెల్త్ నర్స్ ఎస్. ప్రమీల మాట్లాడుతూ ప్రతి ఆశా కార్యకర్త తమ పరిధిలోని ప్రసవించిన ప్రతి బాలింతను ఇంటివద్ద తప్పనిసరిగా ఆరువారాల పాటు తల్లిని, శిశువును పరిశీలించాలన్నారు. శిశువులకు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించాలన్నారు. పుట్టిన గంటలోపు శిశువుకు తల్లిపాలు, ముర్రుపాలు ఇచ్చే విధంగా గర్భస్థ సమయంలోనే గర్భిణీలకు తెలియపరచాలని సూచించారు. నవజాత శిశువు పట్ల సురక్షితమైన ఆరోగ్యానికి తరచుగా ఇంటి వద్ద పరిశీలించాలని ఆశాలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా. తేజస్విని, మేఘనారెడ్డి, ఆరోగ్య పర్యవేక్ష కులు పోల శ్రీధర్, కిష్టమ్మ, ఫార్మాసిస్టు భీమయ్య, ఆరోగ్య కార్యకర్తలు పద్మ, గంగా, బొజ్జమ్మ, యాదగిరి, సలీం,నగేష్, జ్యోతి, హెలెన్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# పరం పోగు భూములకు పట్టాలు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ : జూపల్లి

**వీపనగండ్ల,నవంబర్7,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని బొల్లారం గ్రామంలో ఆదివారం రాత్రి గడప గడపకు కాంగ్రెస్ ప్రచారంలో పా ల్గొన్న జూపల్లి కృష్ణారావు కు ప్రజలు బాణసంచా కాలుస్తూ మహి ళలు బొడ్డెమ్మ పాడుతూ,డప్పులతో,డోలు వాయిద్యాలతో స్వాగతం పలకడం జరిగింది.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ బొల్లారం గ్రామంలో పేద ప్రజలకు పరం పోగు భూములకు పట్టాలు చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.జూపల్లి మాట్లాడుతూ..సోనియమ్మ తుక్కుగూడ కాంగ్రెస్ సభలో ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను అధికారులకు వచ్చిన ఒక సంవత్సరంలోని అన్ని అమలు చేస్తామని అన్నారు.రైతులకు ఇచిత కరెంట్ నా పోరాట ఫలితమే అని చెప్ప డం జరిగింది.నిధులు నీళ్ల నియామక నినాదంతో తెలంగాణ కోసం 365 మంది ఉస్మానియా,కాకతీయ మూనివర్సిటీ విద్యార్థుల బలి దానాలతో సాధించుకున్న తెలంగాణ ఒక కెసిఆర్ కుటుంబం మాత్ర మే లక్షల కోట్లు సంపాదించుకున్నారని తెలియజేశారు.అందుకే ఎన్ని కలలో బిఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ది చెప్పాలని అన్నారు.తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకునే అవకాశం వచ్చింది కనుక వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ గుర్తు చేయి గుర్తుకే ఓటేయాలని ప్రజ లకు పిలుపునిచ్చారు.ప్రజల అవసరాలను బట్టి ప్రజా అభివృద్ది కో సం,గ్రామ అభివృద్ది కోసం,కొల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం పనిచేస్తూనే ఉన్నానని,ఉంటానని తెలియజేశారు.రాత్రి అయినా మీ రు నాకోసం ఎదురుచూస్తున్నారంటే మీరు కాంగ్రెస్ పార్టీని గెలిపించ డానికి ఎంత ఆతృతతో ఉన్నారో అర్థమవుతుందని ప్రజలను ఉద్దేశిం చి అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐసీసీ జాతీయ ఓబీసీ కో ఆర్డినేటర్ డా.కేతూరి వెంకటేష్,వీపనగండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎత్తం కృష్ణయ్య,బొల్లారం గ్రామ నాయకులు సుదర్శన్ రెడ్డి,నారాయణ రెడ్డి,బాల్ రెడ్డి,రవీందర్ రెడ్డి,పెద్దింటి మహేష్,రాముడు,మండల ప్రస్తుత,మాజీ ప్రజాప్రతినిధులు,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



బొల్లారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం కోసం ఇంటింటికి వెళ్తున్న జూపల్లి కృష్ణారావు



ఇంటింటికి కాంగ్రెస్ ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ అభ్యర్థి జూపల్లి కృష్ణారావు

# కాంగ్రెస్‌లో 10 మంది సీఎం అభ్యర్థులు..!



**బిఆర్ఎస్ పార్టీ టికెట్ ఇవ్వని వారికి కాంగ్రెసోళ్లు టిక్కెట్లిచ్చారు**

**మళ్లీ వచ్చేది కారే సీఎం కెసిఆరే**

**దేవరకద్ర ప్రజా ఆశీర్వాద సభలో మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్**

**మహబూబ్‌నగర్ బ్యూరో,నవంబరు 06 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులు గతిలేక తాము టిక్కెట్లు ఇవ్వని వాళ్లను పిలుచుకుని టిక్కెట్లు ఇచ్చారని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీలో 10 మంది సీఎం అభ్యర్థులున్నారని సీఎం కుర్చీకోసం వాళ్లు కొట్లాడుతూనే ఉంటారని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో 50 సీట్లలో వాళ్లకు అభ్యర్థులు లేక బయటినుంచి వచ్చిన వాళ్లకు ఇచ్చారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీలో టికెట్లు ఆశించి భంగపడ్డ వారికి కాంగ్రెస్ పార్టీ టిక్కెట్లు ఇచ్చిందన్నారు. కల్వకుర్తి, నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, గద్వాలలో కాంగ్రెస్ పార్టీ టికెట్లు ఎవరికి ఇచ్చిందో చూడాలన్నారు. తాము టికెట్ ఇవ్వని వారికి కాంగ్రెసోళ్లు టిక్కెట్లిచ్చారని అన్నారు. టిక్కెట్లు ఇవ్వడానికి అభ్యర్థులు లేని పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో సీఎం కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభలో మంత్రి ప్రసంగించారు. కాంగ్రెస్, బిజెపి ఎన్నికుట్రలు, కుతంత్రాలు చేసినా మళ్లీ వచ్చేది కారే సీఎం కెసిఆరే అని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ పార్టీ వదిలేసిన వాళ్లను పట్టుకుని టిక్కెట్లు ఇచ్చి మేం గెలుస్తున్నాం అని చెప్పుకోవడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ తీరును మంత్రి ఎండగట్టారు. నిజంగా ఆ పార్టీ అధ్యక్షునికి దమ్ముంటే గాంధీభవన్‌లో కూర్చుని పార్టీ టిక్కెట్లను కేటాయించాలని అన్నారు. కనీసం 20,30 సీట్లు గెలిచే పరిస్థితి లేని పార్టీ అది అని ఆయన అన్నారు. కానీ సీఎం కెసిఆర్ ఆధ్వర్యంలో ధైర్యంగా టిక్కెట్లు ఇచ్చి పంపిన పార్టీ తమదన్నారు. తెలంగాణను అణిచివేసిన వాళ్లు ఇప్పుడు తెలంగాణ పచ్చబడుతుంటే ఓర్వలేకపోతున్నారని అందుకే అబద్ధపు హామీలతో కొత్తవేశం వేసుకుని వచ్చారని విమర్శించారు. పొరపాటున కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే తెలంగాణ సర్వనాశనం అవుతుందని మంత్రి తెలిపారు. కర్ణాటకలో కనీసం 5 గంటల కరెంటు కూడా ఇవ్వడం లేదని సాక్షాత్తు ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రే ఒప్పుకున్నారని అలాంటి పార్టీకి అవకాశం ఇస్తే రాష్ట్రం చీకట్లోకి వెళ్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే కరెంటు ఉండదు, నీళ్లుండవు, రూ.2016 ఇస్తున్న పింఛన్లను మళ్లీ రూ. 200లు చేసేస్తారని అన్నారు. రకరకాల వేషాలు, కండువాలు కప్పుకుని మళ్లీ మోసం చేసేందుకు బయలుదేరారని వారిపట్ల చాలా అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరారు. ప్లీజ్ ఒక్కసారి అవకాశం ఇవ్వండని అడుక్కుంటున్నారని 11 సార్లు అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని నాశనం చేశారని, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 14 లక్షల మంది వలసలు వెళ్లేలా చేశారని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో రైతులు ఆగమయ్యారని తెలిపారు.

రాష్ట్రంలోనే అత్యధిక చెక్‌డ్యాంలున్నది మహబూబ్‌నగర్ జిల్లాలోనే ఉన్నాయన్నారు. కాంగ్రెస్ పాలనలో మోటార్లు ఆన్ చేసేందుకు వెళ్లి పొలం వద్ద అనేక మంది రైతులు పాములు కరిచి చనిపోయారని గుర్తు చేసుకున్నారు. గత పాలనలో వసతి గృహాల్లో పురుగుల అన్నం తినే పరిస్థితి లేకుండేదని పిల్లలు హాస్టళ్లలో ఉండాలంటే భయపడే పరిస్థితి ఉండేదన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో పేద, బడుగు, బలహీన వర్గాలకు 1000 గురుకులాలు ఏర్పాటు చేసిన ఘనత కెసిఆర్‌కు దక్కుతుందన్నారు. త్వరలో పేద ఓసిలకు కూడా గురుకులాలు ఏర్పాటు చేసుకోబోతున్నామని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.

## గట్టు అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

### కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్, బిజెపి పార్టీ తాజా మాజీ ప్రజాప్రతినిధులు



**గద్వాల ప్రతినిధి నవంబర్ 6 ప్రభాతవార్త :** గద్వాల నియోజకవ ర్గం గట్టు మండల పరిధిలోని చాగదొణ, కొత్త పల్లిగ్రామ మల్లి ఖార్జునస్వామి,తాజా సర్పంచ్ అంజ మ్మ,మాజీ ఎం పిటిసిలు ప ద్మ శంకర్‌గౌడ్,బుడ్డప్ప,మాజీసర్పంచ్ శంకరన్న,ఈదప్ప తదిత రులు కాంగ్రెస్‌పార్టీ నాయకులు ప్రహ్లాదరావు బిఆర్ఎస్,బి జెపిపా ర్టీల నాయకులు 200మందితో కలిసి కాంగ్రెస్‌పార్టీ గద్వాల ఎ మ్మెల్యే అభ్యర్థి సరితమ్మ సమక్షంలో కాంగ్రెస్‌పార్టీ కండువా క ప్పుకున్నారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గతఎన్నికల లో బిఆర్ఎస్ పార్టీ గట్టు ప్రాంతానికి ఇచ్చిన హామీలు నెరవేర్చ లేదని,నిరుపేదలకు సంక్షేమ కాంగ్రెస్‌పార్టీతోనే సాధ్యమని కాంగ్రె స్ పార్టీ కండువా కప్పు కున్నాట్లు తెలిపారు..ఈ కార్యక్రమంలో బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, రాజశేఖరరెడ్డి,శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం..



**కోయిల్‌కొండ,నవంబరు 06 ప్రభాతవార్త :** కోయిల్‌కొండ మండ లంలోని ఆచార్యపూర్, వీరంపల్లి గ్రామాలలో సోమవారం వరి కొనుగోలు కేంద్రాలను మండల ఎపిఎం విజయకుమారి ప్రారం భించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారి డిపిఎం చెన్నయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ఎపిఎం మా ట్లాడుతూ రైతు పండించిన వరి ధాన్యాన్ని నేరుగా వరి కొనుగో లు కేంద్రాల దగ్గరనే అమ్ముకోవడానికి రైతు చెంతకే వారి కొనుగో లు కేంద్రాలను తేవడం జరిగిందన్నారు. దళారులను ఆశ్రయించి మోసపోద్దన్నారు. రైతుకు గిట్టుబాటు ధర కల్పించడం జరుగు తుందన్నారు. కార్యక్రమంలో ఐకెపి సిసి మల్లేష్, అకౌంటెంట్ కవిత, సిసి బద్రునాయక్, విఓఎ నరసింహారెడ్డి పాల్గొన్నారు.

## ఈ నెల 10వ తేది వరకు నామినేషన్లు స్వీకరణ

**గద్వాల ప్రతినిధి నవంబర్ 6 ప్రభాతవార్త :** సాధారణ ఎన్నికల నామినేషన్లలో భాగంగా సోమవారం గద్వాల నియోజక వర్గం, అలంపూర్ అసెంబ్లీ నియోజకవర్గ స్థానాలకు ఎలాంటి నామినేషన్లు రాలేదని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. ప్రతి రోజు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు గద్వాల, అలంపూర్ రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలలో నామినేషన్ల ను స్వీకరిం చడం జరుగుతుందని, ఈ నెల 10వ తేది వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.



## బీఎస్పీ నామినేషన్ దాఖలు...

**అచ్చంపేట,నవంబర్06 ప్రభాతవార్త:**జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా సోమ వారం అచ్చంపేట అసెంబ్లీ నియోజక వర్గంలో బహుజన సమాజ్‌వాద్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మోత్కూరి నాగర్జున నామినేషన్‌ను దాఖ లు చేశారు. అచ్చంపేట రిటర్నింగ్ అధి కారి గోపిరామ్‌కు అందించారు.



## కెసిఆర్ మీ గతం.. వర్తమానం.. భవిష్యత్ అంతా మోసమే..!

### గతంలో ఇచ్చిన హామిలకే దిక్కు లేదు కొత్త హామిల అమలేప్పుడు

**గద్వాలప్రతినిధి నవంబర్6 ప్రభాతవార్త:**గద్వాలపట్టణంలోని డికె.బంగ్లాలో ఏర్పాటు చే సిన విలేకరుల సమావేశంలో జిల్లాఅధ్యక్షుడు రామచంద్రరెడ్డి మాట్లాడుతూ 2018లో ఇచ్చిన 100కోట్ల ఎక్కడపూర్తిచేశారో చూయించండి అని జిల్లా అధ్యక్షుడు రామాచంద్ర రెడ్డి ప్రశ్నించారు.గుర్రంగడ్డ బ్రిడ్జి,గట్టుఎత్తిపోతల పథకం,జూరాల దగ్గర బృందావనం గార్డెన్ ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే ఉన్నాయి కాని మీరు ఇచ్చిన హామీలకే దిక్కు లేదు కొత్త నాటకాలు మొదలుపెట్టడం ప్రజలను వంచించడమే, ఎన్నికల్లోస్తేనే మీరు పనులు మొదలెడతారు ఎన్నికలయిపోయాక పనులు ఆగిపోవుడు తప్ప ప్రజలపై కానీ నియోజకవర్గముపై కానీ చిత్తశుద్ధి లేదు అన్నది వాస్తవం.



సమావేశంలో మాట్లాడుతున్న రామచంద్రరెడ్డి

**గద్వాల బోయలను నట్టేట ముంచేశారు..**గద్వాల బోయలను ఎస్టీలో చేరుస్తామని హీమి ఇచ్చిమోసం చేసిన కెసీఆర్‌కు ఈప్రాంతంలో అడుగుపెట్టే అర్హత లేదని జిల్లా అధయక్షుడు రామాచంద్ర రెడ్డి విమర్శించారు.2014 లో ఇదే గడ్డపై గట్టుభీముడికి ఎమ్మెల్సీని చేస్తామని మోసంచేసిన మీరు మళ్ళీ మీరు ఈప్రాంతాని రావాడానికి సిగ్గనిపిస్తలేద అని తీవ్రంగా ఆరోపిం చారు.గట్టుభీముడు చనిపోయిన కూడా ఇక్కడిబోయలకు మాల గుర్తురావడం లేదా కెసీఆర్ ముదిరాజ్‌లను బీసీఏలో చేరుస్తామని, ముస్లిమ్ లకు 12./ఎస్టిలకు12./.,రిజర్వేషన్లు, ఏమయ్యాయి..? 2014లో గద్వాలకు ఏడాదికి 5000 నేటికి 40000ఇల్లు ఇవ్వాలి.. నేటికి కనీసం ఒక్కరికి ఒక్కఇల్లు కూడా ఇవ్వలేదు..కట్టిన 1300ఇల్లు నాసిరకంగా నివాసయోగ్యంగా లేవు.ఈకార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ అభ్యర్థి బలిగెర శివారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి డికె స్నిగ్ధా రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు, జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు మీర్జాపురం వెంకటేశ్వర రెడ్డి,మండల అధ్యక్షులు రాజేష్ అయ్యా,అనిమిరెడ్డి,వాల్మీకి నాయకులు దాసు,శాలప్ప,మరియు నల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

## గిరిజన బిడ్డల సమస్యలకు పరిష్కారమేది.?

### - గిరిజనబంధు ఏమైంది...- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**అచ్చంపేట,నవంబర్06 ప్రభాతవార్త:**అచ్చంపేట నల్లమల్ల ప్రాంతంలో జీవిస్తు న్న గిరిజనుల సమస్యలు అధికారంలో ఉన్నప్పుడు గుర్తుకు రావా, ఎన్నికలకు ముందు ఎన్నికలకు ముందు గుర్తుకొస్తాయని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిక్కుడు వంశీకృష్ణ ప్రశ్నించారు. అచ్చంపేట పట్టణంలో సోమవారం నిర్వహిం చిన గిరిజన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈసమావేశానికి కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై మా ట్లాడారు. గిరిజనులు ఎదుర్కొంటున్న పోడు భూముల సమస్యలను పట్టాల పంపిణీలో జరిగిన అవినీతి, ఏజెన్సీ ప్రాంతంలో అమలు కానీ జీవో 3, మం డలాల్లోని గిరిజన నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎదుర్కొం టున్న సమస్యలను శాంతియుతంగా తీసుకెళ్లే ప్రయత్నం చేయాలని ఆయన సూచిం చారు. గిరిజనులకు గిరిజన బంధు అందించి అభివృద్ధికి దోహద పడు తామని చెప్పి మోసం చేశారని, మరోసారి గద్దెనెక్కేందుకు అమలు కానీ హామీ లను గుప్పించేందుకు వస్తున్న బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మోదని ఆయన సూచించారు. సమస్యలు వినే ఓపిక లేని ఎమ్మెల్యే తమ అను చరులతో దాడి చేయించడం అమానుషమని, ఏజెన్సీ ప్రాంతాల్లో సీఆర్టీ పోస్టులు కేటాయింపులో జరిగిన అన్యా యాన్ని గిరిజన నిరు ద్యోగులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడుతున్నట్లు నటన చేసి నమ్మించే ప్రయత్నం చేశారు కానీ, చిత్తశుద్ధితో పనిచేయ లేదని, ఈ విషయాన్ని ఏజెన్సీ ఉద్యోగులు గుర్తించాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేసే ఉద్యోగ, ఉపాధ్యా యులు స్థానికతను కోల్పోయి తమ కుటుంబాలకు దూరంగా ఉంటూ అనేక బాధలు పడుతుంటే వారి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకె ళ్లిన సమస్య పరిష్కారం కోసం అధికారులతో మాట్లాడినట్లు నటన చేసి సమస్యలను గాలికి వదిలేశారన్న విషయాన్ని గుర్తించాలన్నారు. పొట్టకూటి కోసం నియోజకవ ర్గంలోని గిరిజన ప్రజలు సారాయి పెడితే అబ్కారీ పోలీసుల వేధింపులతో అనేక ఇబ్బందులు పడుతున్నారని, సారా మాన్పించ డం కోసం ప్రభుత్వం నుంచి అందించే లోన్లు గిరిజనులకు అందించడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. బంజార సంక్షేమం, బంజార అభివృద్ధి అంటే గిట్టదనే విషయాన్ని గిరిజనులు గుర్తించాలన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి కాంగ్రెస్ పార్టీకి ఓటేసి రాష్ట్రంలో, నియోజకవర్గంలో గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో గిరిజన ఉద్యోగ, ఉపాధ్యాయులు, నిరుద్యోగులు, నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

## సీఎం సభకు తరలిన భూత్పూర్ బీఆర్ఎస్ కార్యకర్తలు,అభిమానులు..!!

**భూత్పూర్,నవంబర్6,ప్రభాతవార్త :** దేవరకద్రలో సోమవారం నిర్వహించే సీఎం కేసీఆర్ ఎన్నికల ప్రచార ఆశీర్వాద సభకు భూత్పూర్ పట్టణం,రూర ల్‌ప్రాంతాల నుంచి అభిమానులు, కార్యకర్తలు తండోపతండాలుగా తకలివెళ్లారు.ఆయా ప్రాంతాల నుంచి స్థానికనేతలు ప్రజలు,అభిమానుల్ని తరలిం చడంలో కృతకృత్యులయ్యారు.మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్,ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షుడు మనెమోని సత్యనారాయణ,సింగిల్ విండో చైర్మన్ కదిరే అశో క్‌రెడ్డి,మండల రైతుబంధు అధ్యక్షుడు మొల్గర న ర్సింహులుగౌడ్‌తోపాటు సీనియర్ నాయకులు స త్తూర్ నారాయణగౌడ్,టి మురళీధర్‌గౌడ్,తూము శ్రీనివాస్‌రెడ్డి,మేకలసత్యనారాయణల ఆధ్వర్యంలో కార్యకర్తలు, అభిమానుల్ని తరలించడంలో సఫలీ కృతులయ్యారనే చెప్పాలి,భూత్పూర్ మండలంలో నిభూత్పూర్,గోప్లపూర్,భట్టుపల్లి,తాటిపర్తి,అమి స్తాపూర్,పోతులమడుగు,వెల్కిచర్ల,మద్దిగట్ల,అన్నా సాగర్,రావులపల్లెలనుంచి అధికసంఖ్యలో ప్రజల్ని తరలించారు.సీఎం ఆశ్వీరాదసభ ఉన్నందున జి ల్లాలోని ఆయాడిపోల బస్సులు,ప్రైవేట్ పాఠశాల లు,కళాశాలలకు సంబంధించిన బస్సులు జనాల తరలింపునకు కేటాయించడంతో పాఠశాల,కళాశా లల విద్యార్థులు బడులు,కళాశాలలకు వెళ్లడంతో కొంత ఇబ్బంధి పడ్డారు.ఏదేమైనా దేవరకద్రలో జ రిగే సభకు జనాల్ని సమీకరించడంలో అధికార పార్టీ కొంతవరకు సక్సెస్ అయిందనే చెప్పాలి.



భూత్పూర్ మున్సిపాలిటీ పదో వార్డునుంచి సీఎం సభకు తరలుతున్న కార్యకర్తలు, అభిమానులు



భట్టుపల్లి ఏవీఆర్ కాలనీ నుంచి తరలుతున్న అభిమానులు



పోతులమడుగు నుంచి దేవరకద్రకు తరలివెళ్లుతున్న జనం

# రుణమాఫీ జాబితాలో అధికారుల తప్పిదాలు!

◆ బతికున్న రైతు చనిపోయినట్టుగా జాబితా పంపించిన అధికారులు

◆ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి.బాల్‌రెడ్డి

**వీపనగండ్ల, నవంబర్6, ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలోని వీపనగండ్ల, గోపాల్దిన్నె తూముకుంట గ్రామాలకు చెందిన ముగ్గురు రైతుల రుణమాఫీ జాబితాలో అధికారుల తప్పిదాల వల్ల బ్రతికి ఉన్న రైతుల పేర్లు చనిపోయినట్టుగా పంపించడం జరిగింది అని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి బాల్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రైతు సంఘం వీపనగండ్ల మండల కమిటీ ఆధ్వర్యంలో రుణమాఫీ జాబితాలో ఉండడంతో రైతులకు రుణమాఫీ కానందున వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు నిరసన తెలియజేసి ఏఈఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వారు మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారుల తప్పిదం వలన రుణమాఫీ జాబితాలో వీపనగండ్ల గ్రామానిరి చెందిన బత్తుల రాముడు తండ్రి బాలస్వామి, గోపాల్ దీన్నే గ్రామానికి చెందిన కురవ నరసింహ, తూముకుంట గ్రామానికి చెందిన కొంత కృష్ణారెడ్డి, ల రైతుల పేర్లు రుణమాఫీ, జాబితాలో చనిపోయినట్టుగా పంపించడం జరిగింది అని అన్నారు. ఈ విధంగా చేయడం వలన రైతులకు రుణమాఫీ కాకపోవడంతో రైతులు తీవ్ర మనోవేదనకు, ఆందోళనకు గురి అవుతున్నారు. ఈ తప్పిదాలను వెంటనే సరిచేసి రుణ మాఫీ డబ్బు లను వెంటనే ఆయా రైతుల అకౌంట్లో జమ చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈ తప్పిదాలకు కారణ మైన అధికారులను పరిశీలించి వారి పైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వెంకటేశ్వర్లు గౌడ్, ఆశన్న, బత్తుల రాముడు, రామన్‌గౌడ్, నరసింహ, నవీన్, గుమ్మడంసత్తి, ఈశ్వరయ్య, శివ రాజు పాల్గొన్నారు. ఈ విషయం పైన వ్యవసాయ అధికారులను, ఐఓబి బ్యాంక్ మేనేజర్‌ను వార్త విలేఖరి సంప్రదించగా రుణమాఫీ జాబితాలో ఈ తప్పిదానికి మాకు ఎలాంటి సంబంధం లేదని ఇది టెక్నికల్ సమస్యని చెప్పడం జరిగింది.



ఏఈఓ అధికారికి వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్‌రెడ్డి



రుణమాఫీ జాబితాలో తప్పులను సరిదిద్దాలని ధర్నా చేస్తున్న రైతు సంఘం నాయకులు

### నన్ను తీవ్ర మనోవేదనకు అధికారులు గురి చేశారు : బత్తుల రాముడు ( బతికున్న చనిపోయినట్టుగా పంపించిన జాబితాలోని రైతు)



వీపనగండ్ల గ్రామానికి చెందిన బాధితుడు బత్తుల రాముడు అనే రైతు మాట్లా డుతూ రుణమాఫీ చేసినప్పటి నుండి నేను వ్యవసాయ అధికారి కార్యాలయం చుట్టూ, బ్యాంకు అధికారుల చుట్టూ నెలల తరబడి తిరిగిన వారు నాకు రుణమాఫీ కాకపోవడానికి సరైన సమాధానం ఇవ్వలేదని, నా పైనే ఆగ్రహం వ్యక్తం చేసే వారిని చెప్పడం జరిగింది. నేను చివరికి కలెక్టర్ కార్యాలయం దగ్గరికి వెళ్లి విషయం తెలుసుకోగా రుణమాఫీ జాబితాలో నేను చనిపోయినట్టుగా ఉందని అందుకే రుణమాణీ అవ్వడం లేదని తెలుసుకోవడం జరిగిందని అన్నారు. ఇట్టి విషయాన్ని వ్యవసాయ, బ్యాంక్ అధికారులకు విన్నవించుకున్న ఈ విషయంలో మా తప్పిదం ఏమీ లేదని చెప్పడం జరిగిందని తెలియజేశారు. నున్న అధికారులు చాలా ఇబ్బందులకు గురి చేశారని చెబుతూ కన్నీరు పెట్టుకోవడం జరిగింది.

## పేదల అకాంక్షను నేరవేర్చేదే కాంగ్రెస్

### -కాంగ్రెస్ నాయకులు రవీందర్‌యాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు రవీందర్‌యాదవ్

**వెల్దండ, నవంబర్06 ప్రభాతవార్త:** రాష్ట్రంలో స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానాభివృద్ధి వంటి పేదల అకాంక్షలను నేరేవేర్చేది కాంగ్రెస్ పార్టీయేనని పార్టీ నాయకులు రవీందర్‌రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుపేదలకు సమన్యాయంగా ఆరు గ్యారెంటీ పథకాలు అందుతాయని, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం నియంతృత్వ విధానాలతో నిరంకుశ పాలన సాగిస్తోందని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పాలనలో అన్నివర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని మండిపడ్డారు. కల్వకుర్తి ప్రస్తుత ఎమ్మెల్యే మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన నియోజకవర్గాన్ని ఏ మాత్రం అభివృద్ధి చేయలేదని, మాటలు తప్ప చేసిందేమి లేదని, దీంతో నియోజకవర్గం అన్ని రంగాల్లో వెనుకబాటుకు గురైందని ఆరోపించారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకునే అవకాశం వచ్చిందని, ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి ఓటేసి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేద్దామన్నారు. కార్యక్రమంలో శ్రీశైలం, ఫిరంగి, వెంకటయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

## పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

● నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి జనార్ధన్‌రెడ్డి

● కాంగ్రెస్‌పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరిన పలువురు నాయకులు



పార్టీలో చేరిన నాయకులతో మర్రి జనార్ధన్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబర్ 06 ప్రభాతవార్త:** పార్టీలకతీతంగా నాగంకర్నూల్ ఎమ్మెల్యేమర్రి జనార్ధన్‌రెడ్డి సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని, ఎమ్మెల్యే తోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీని వీడి పలువురు బీఆర్ఎస్‌పార్టీలో చేరారు. తిమ్మాజీపేట మండలం అప్పజిపల్లి, బిజనపల్లి మండలంలోని మంగనూరు, పాలెం, గుడ్లనర్వ, ఖానాపూర్, తెల్కపల్లి మండలంలోని వట్టిపల్లి గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి సమక్షంలో సోమవారం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభ్వుత్వం, ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి హయంలోనే మా గ్రామాలతో పాటు నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ వస్తేనే బతుకులు బాగుపడతాయి

● మహబూబ్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థి యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 6 ప్రభాతవార్త:** నియోజకవర్గం ప్రజల గోసనుంచి, కష్టాల నుంచి విముక్తి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నేడు మీ ముందుకు వచ్చిందని, కార్యకర్తలు, నాయకులు ఈ 25 రోజులపాటు కృషిచేసి పార్టీని అధికారంలోకి తీసుకురావాలని కాంగ్రెస్ అభ్యర్థి శ్రీనివాసరెడ్డి కోరారు. మహబూబ్‌నగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం పలు గ్రామాల్లోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా మహబూబ్‌నగర్ కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి యెన్నం శ్రీనివాస్‌రెడ్డి కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రంలో ఎవరి కుటుంబం బంగారు కుటుంబంగా మారిపోయిందో మీరు గ్రహించాలన్నారు. అనంతరం వివిధ పార్టీల నేతలు, కార్యకర్తలు, అభిమానులు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. శివశంకర్, మాజీ కౌన్సిలర్ ఆధ్వర్యంలో ఎదిర (4) వార్డు నుంచి మాజీ ఉపసర్పంచ్ సాయిలు, 40 మంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పాత పాలమూరు 11వ వార్డ వేణుగోపాల్ మేస్త్రీ ఆధ్వర్యంలో 50 మంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు, హన్వాడ మండలం, అయోధ్యనగర్ మాజీ సర్పంచ్ భీమన్న కురువ ఆధ్వర్యంలో 25 మంద బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎన్‌పి వెంకటేష్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రి, ఉమ్మడి జిల్లాగౌడ సంఘం అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్, జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు సాయిబాబా, ఉమ్మడి జిల్లా ఎస్టీసెల్ వైస్ చైర్మన్ శేఖర్‌నాయక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, ఎదిర (4వ వార్డు) మాజీకౌన్సిలర్ శివశంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

## కాంగ్రెస్‌లో చేరిన వడ్డెమాన్ సర్పంచ్



కాంగ్రెస్ పార్టీలో చేరిన వడ్డెమాన్ సర్పంచ్

**చిన్నచింతకుంట, నవంబరు06 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వడ్డెమాన్ గ్రామ సర్పంచ్ ఫర్జానాబేగం సోమవారం దేవరకద్ర నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జి. మధుసూదన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సీతాదయాకర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈమెతో పాటు వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవినీతిమయమైన కెసిఆర్ ప్రభుత్వాన్ని తరిమికొట్టేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని వారు తెలిపారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరుగ్యారంటీ పథకాలునచ్చికాంగ్రెస్‌పార్టీలో చేరినట్లు సర్పంచ్ తెలిపారు.

## కల్వకుర్తి నియోజకవర్గ రూపు రేఖలు మారుస్తా

● కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి

● కసిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి జోరుగా వలసలు

**కల్వకుర్తి, నవంబర్ 6 ప్రభాతవార్త:** కల్వకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా మారుస్తానని, ఎమ్మెల్యేక గెలిచిన తర్వాత కల్వకుర్తి నియోజకవర్గ రూపు రేఖలు మారుస్తానని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ గొడుగు జలాల్, మాజీ రైతు సమన్వయ కమిటీ మాజీ అధ్యక్షులు గంజివజ్రలింగం, టీడీపీ సీనియర్ నాయకులు ఎండీ. ఖాజామైనుద్దిన్, వార్డు సభ్యులు గౌసుద్దీన్, కొమురం భీం యూత్ సభ్యులు నాగర్‌కర్నూల్ జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్‌ల ఆధ్వర్యంలో కసిరెడ్డి నారాయణ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత బిడ్డగా కల్వకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను భారీ మెజార్టీతో ఆశీర్వదించాలన్నారు. నవంబర్ 30న నిర్వహించే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కల్వకుర్తి ప్రాంతాన్ని నిర్వీర్యం చేస్తూ ఈ ప్రాంత ఎమ్మెల్యే నిర్లక్ష్య ధోరణి వల్ల విద్య, వైద్యం అందకపోవడంతో ఈ ప్రాంత ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి రోజు రోజుకు వలసలు పెరిగాయని, ప్రభుత్వంపై, ఎమ్మెల్యేపై నియోజకవర్గ ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని, ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



పార్టీలో చేరిన నాయకులతో కసిరెడ్డి నారాయణరెడ్డి

## బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న వల్లభాపూర్ బిఆర్ఎస్ కార్యకర్తలు

**లింగాల, నవంబరు06 ప్రభాతవార్త:** మండలంలోని వల్లభాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో సోమవారం చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జరగనున్న ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటువేసిఅత్యధిక మెజార్టీతో గెలిపించుటకు కృషి చేస్తామని, అచ్చంపేటలో ఎగిరేది కాంగ్రెస్ జెండా అని తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరికల జోష్



ఎమ్మెల్యే పార్టీలో చేరుతున్న దృశ్యం

**నవాబ్‌పేట, నవంబరు6 ప్రభాతవార్త:** ప్రభుత్వం అవలంబిస్తున్న విధానం, కార్యక్రమాలు, నియోజకవర్గ అభివృద్ధి, అలాగే ప్రజలకు మంచి చేసే నాయకుడు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో మండలస్థాయి నాయకులు బొడ్క బాలయ్య, చిర్ప రమేష్, కోస్కి అంజి, రాములు, అనిల్, నర్సింహులు, కృష్ణయ్య, చెన్నయ్య, సత్యం తదితరులు టిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే వారితో మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి వెన్నముక అని ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు చేర్చి కారు గుర్తుకు ఓటువేసి లక్ష ఓట్ల మెజార్టీ సాధించే దిశగా కృషి చేయాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**మక్తల్, నవంబరు 06 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎంపి రేవంత్‌రెడ్డి సాయంత్రం 3 గం.లకు గార్లపల్లి రోడ్డు సమీపంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వాకిటి శ్రీహరి విలేఖరుల సమావేశంలో తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మొట్టమొదటిసారిగా మక్తల్ నియోజకవర్గ కేంద్రానికి రాబోతున్న రేవంత్‌రెడ్డికిభారీ స్వాగతంపలకాలని ప్రతి గ్రామం నుంచి అధ్యక్షులు, కార్యదర్శులు బూత్‌స్థాయి నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలను తరలించాలని అన్నారు. విలేఖరుల సమావేశంలో గవినోళ్ల బాలకృష్ణారెడ్డి, నాగరాజుగౌడ్, ప్రశాంత్‌రెడ్డి, మక్తల్ మాజీ సర్పంచ్ మాన్విరామారావు, పోలీస్ చంద్రశేఖర్, మాజీ జడ్పీటిసి లక్ష్మారెడ్డి, కోళ్ల వెంకటేష్, గడ్డంపల్లి హనుమంతు ఉన్నారు.

## కాంగ్రెస్‌కు ఓటేస్తే సకల జనులు బాగుపడుతారు

● కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కూచకుళ్ల రాజేష్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబర్ 06, ప్రభాతవార్త:** కాంగ్రెస్‌కు ఓటేస్తే సకల జనులు బాగుపడుతారని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కూచకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే బడుగు, బలహీన వర్గాల బ్రతుకులు మారి రాష్ట్రం బాగు పడుతుందని ఎంతో మంది విద్యార్థులు, యువకులు అమరులై తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పెడితే బడుగుల బ్రతుకులు మారలేదు కానీ కల్వకుంట్ల కుటుంబం బాగుపడిందని ఆయన ఎద్దేవా చేశారు. సోమవారం ప్రజా చైతన్యయాత్రలో భాగంగా తిమ్మాజీపేట మండలం మారేపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కూచకుళ్ల రాజేష్‌రెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు కూచకుళ్ల రాజేష్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండావిష్కరణ గావించి గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ హయంలోనే సీసీ రోడ్లు, మసీద్, బీసీ కమ్యూనిటీ హాల్, ట్రాన్స్‌ఫార్మర్స్, ఇందిరమ్మ ఇండ్లు, చెక్ డ్యాంల వంటి అభివృద్ధి పనులను చేపట్టారని గుర్తు చేశారు. నేడు రాష్ట్రంలో కొనసాగుతున్న రాజరిక పాలనలో బీఆర్ఎస్ పార్టీ అగ్ర నాయకులు కల్వకుంట్ల కుటుంబ అనుచరులు మాత్రమే బాగుపడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను అనుభవిస్తూ కోట్లు గడిస్తున్నారే తప్ప రాష్ట్రాభివృద్ధికి పాటు పడటం లేదని ఆయన విమర్శించారు. ఏ గ్రామంలో చూసిన అభివృద్ధి బీసీ బంధు, మైనార్టీ బంధు, దళితబంధు అనే పేర్లు వ్రాయడమే తప్ప ఏ ఒక్కరికి ఏ బంధు రాలేదని, రానున్న 30 రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుందామని ఆయన పేర్కొన్నారు. వెంకాయపల్లి గ్రామానికి చెందిన ఇతర పార్టీల నాయకులు రాజేష్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్న కూచకుళ్ల రాజేష్‌రెడ్డి



కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులతో రాజేష్‌రెడ్డి

## పల్లెల రూపురేఖలు మార్చింది కెసిఆర్



సల్కర్‌పేట గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్

**బిజినేపల్లి, నవంబరు 06 ప్రభాతవార్త:** తెలంగాణ వచ్చిన తరువాత గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా పల్లెల రూపురేఖలు మార్చింది కెసిఆర్ సర్కారని ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సల్కర్‌పేట గ్రామంలో సోమవారం టిఆర్ఎస్ అభ్యర్థి మర్రి జనార్ధన్‌రెడ్డి కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎంపిపి మాట్లాడుతూ ప్రతిపక్షాలు మాయ మాటలతో ఆగమాగం చేయాలని చూస్తున్నాయని ప్రజలు మోసపోకుండా భరోసా కల్పించే ప్రభుత్వాన్ని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. రైతుబంధు, రైతుభీమా పథకాలను ప్రజలకు వివరిస్తూ నూతనంగా మేనిఫెస్టోలో ప్రకటించిన కొత్త పథకాలను ప్రజలకు వివరించారు. వెనుకబడిన దళితుల కోసం దళితబంధు తీసుకొచ్చామని, ఈ పథకంతో దళితుల జీవితాల్లో వెలుగులు నిండాయని అన్నారు. మరోసారి కెసిఆర్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్, మండలపార్టీ అధ్యక్షుడు పులెందర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ చంద్రకళ, రాములు, శ్రీశైలంరెడ్డి, అబ్బరాములు, టిఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

## కాంగ్రెస్ పార్టీ గద్వాల ప్రజా గర్జన సభ విజయవంతం చేయండి

**గద్వాల ప్రతినిధి, నవంబర్6, ప్రభాతవార్త:** గద్వాల నియోజకవర్గం సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా తేదీ 07,11, 2023 మంగళవారం మధ్యాహ్నం 2 :00 గంటలకు ఎన్నికల ప్రచారంలో భాగంగా గద్వాల నియోజకవర్గంలో గద్వాల ప్రజా గర్జన భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిధిగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎనుముల రేవంద్ రెడ్డి పాల్గొననున్నారు.

**సభా ప్రాంగణం : మేళ్లచెరువు క్రాస్ రోడ్డు...**

ఇట్టి కార్యక్రమానికి ప్రతి గ్రామం నుండి వేలాదిమంది కార్యకర్తలు కదిలి వచ్చి సభను విజయవంతం చేయవలసిందిగా విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జర్వర్ సదా గౌడ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంజిపేట్ శంకరన్న, మధుసూదన్ బాబు, ఓబిసి అధ్యక్షుడునల్లారెడ్డి, ఇషాక్, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, గంజి పేట్ తిమ్మన్న, దినేష్, అచ్చన్న గౌడ్, ఆనంద్, కరాటే సత్యం, జమల్ తదితరులు ఉన్నారు.



## నాలుగవ రోజు దాఖలు కాని నామినేషన్లు

### అలంపూర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి చంద్రకళ




**ఇటిక్యాల, నవంబరు 06 ప్రభాతవార్త :** ఈనెల 30వ తేదీన జరగనున్న సాధారణ ఎన్నికలలో భాగంగా సోమవారం నాలుగవరోజు అలంపూర్ నియోజకవర్గం నుండి నామినేషన్లు దాఖలు కాలేదని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి చంద్రకళ తెలిపారు. ఉదయం 11 గం.ల నుండి సాయంత్రం 3 గం.ల వరకు ఒక్క అభ్యర్థి కూడా నామినేషన్ వేయడానికి రాలేదని ఎన్నికల రిటర్నింగ్ అధికారి చంద్రకళ తెలిపారు.

## అలంపూర్‌లో బిఆర్ఎస్ నాయకుల విస్తృత ప్రచారం

**ఇటిక్యాల, నవంబరు6 ప్రభాతవార్త:** అలంపూర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్సీ చల్లా వెంకటరాంరెడ్డి ఆశీస్సులతో బిఆర్ఎస్ పార్టీ మద్దతు దారుడుగా ప్రజలు ఆదరించి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థి విజయుడు మండలంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. సోమవారం మండల పరిధిలోని బీచుపల్లి పుణ్యక్షేత్రంలో బిఆర్ఎస్ పార్టీ మద్దతుదారుడు విజయుడు బీచుపల్లి పుణ్యక్షేత్రంలో ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం స్థానిక జడ్పీటిసి హనుమంతురెడ్డి, రంగారెడ్డి రాందేవ్‌రెడ్డి, నాయకులు పరమేశ్వర్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, చంద్రహాస్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, రవిందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డిలతో కలిసి మండలంలోని బీచుపల్లి, కొండపేట, యాక్తాపురం, తిమ్మాపురం ఎర్ర వల్లి తదితర గ్రామాలలో విజయుడు ఇంటింటి ప్రచారం విస్తృతంగా నిర్వహించారు. ప్రచారంలో ముఖ్యమంత్రి కెసిఆర్ 10 సంవత్సరాలుగా రైతులకు మహిళలకు ఉద్యోగులకు అన్ని వర్గాల ప్రజలకు అనేక రకాల సంక్షేమ పథకాలు అందిస్తున్నారని మరోసారి బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వానికి మద్దతు తెలపాలని అలాగే అలంపూర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో తనను గెలిపించాలని విజయుడు ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో విజయుడుకు గ్రామాలలో పెద్ద ఎత్తున స్వాగతం పలికి మద్దతు పలికారు. ఇదే సందర్భంగా జింకలపల్లి గ్రామ స్టేజీలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని అభ్యర్థి విజయుడు స్థానిక నేతలతో కలిసి ప్రారంభించారు. ప్రచారంలో నాయకులు నారాయణ నాయుడు, కిశోర్, రవిప్రకాష్, కోటిరెడ్డి, సత్యం, నర్సింలు యాదవ్, గ్రామాల పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



ప్రచారంలో ప్రజలు, నాయకులతో కలిసి అభ్యర్థి విజయుడు

## సారు మారిన బోర్డు మారని వైనం!


అధికారులు మారినా బోర్డులు మారని దృశ్యం

**చిన్నంబావి,నవంబరు06 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం పోలీస్ స్టేషన్‌లో నూతన హౌస్ ఆఫీసర్ కృష్ణ ఓబుల్‌రెడ్డి వచ్చి నాలుగు నెలలు గడుస్తున్న నేటికి పోలీస్ స్టేషన్ పౌర సమాచార బోర్డులో మాత్రం ఇక్కడి నుంచి ట్రాన్స్‌ఫర్‌పై వెళ్లిన వస్త్రం నాయక్ పేరునే సూచి స్తుంది. నిత్యం ప్రజలకు రక్షణ కల్పిస్తూ ఎమర్జెన్సీ సేవలను అందించే పోలీస్ డిపార్టుమెంట్ నాలుగు నెలలుగా ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడంలేదు. వివిధ ప్రాంతాల నుంచి న్యాయం కోసం వచ్చే ప్రతి ఒక్కరు బోర్డుపై ఉన్న గత ఎస్సై వస్త్రం నాయక్‌నే ఎస్సైగా భావిస్తున్నారు. ఏదేమైనా డిపార్టుమెంట్ వారి నిర్లక్ష్యపై ప్రతి ఒక్కరు ముక్కున వేలేసుకుంటున్నారు. పౌర సమాచార అధికారి బోర్డు ఏర్పాటులో నిర్లక్ష్యం ఉంటే ప్రజలకు న్యాయం చేయడంలో మరింత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారో ! చెప్పకనే చెప్పవచ్చు. ఇలాంటి నిర్లక్ష్య ధోరణితో ప్రజలకు న్యాయం దక్కేనా?

## ప్రజా ఆశీర్వాద సభలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిందులు


ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న కమిటీ చైర్మన్

**నారాయణపేట ప్రతినిధి,నవంబరు6 ప్రభాతవార్త:** మక్తల్ ప్రజా ఆశీర్వాద సభలో మార్కెట్ కమిటి చైర్మన్ రాజేష్‌గౌడ్ చిందులు వేశారు. మరొక మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ నరసింహగౌడ్ స్టేజీపై మాట్లాడుతూ మొదటి వరుసలో ఉన్న వారందరిని లేచి వెనక్కు వెళ్లిపోవాలని అన్నారు. మొదటి వరుసలో సాయిచందు సతీమణి రజిని, లలితమ్మ, రాజేష్‌గౌడ్, శ్రీధర్‌గౌడ్ తదితరులు ముందు వరుస కూర్చున్నారు. ఇదేంటి ముందున్న వారిని వెనక్కి వెళ్లిపో అంటూ మవుత్ పీస్‌లో చెప్పడం ఏంటి దగ్గరకు వచ్చి చెప్పొచ్చు కదా అని నరసింహగౌడ్‌తో రాజేష్‌గౌడ్ వాదనకు దిగారు. అక్కడే ఉన్న శ్రీనివాస్‌గుప్తా వారిని సంపాదించే ప్రయత్నం చేశారు. ఏదేమైనప్పటికి మరొక్కసారి టిఆర్ఎస్‌లో వర్గపోరు బయటపడింది.

## బిఆర్ఎస్‌లోకి కొనసాగుతున్న చేరికలు


బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్న వివిధ పార్టీల కార్యకర్తలు

**కొల్లాపూర్, నవంబరు6 ప్రభాతవార్త:** కొల్లాపూర్ మండలం కుడికిళ్ల గ్రామానికి చెందిన భాస్కర్‌రావు ఆధ్వర్యంలో 50 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. కొల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపేందుకు బీరం హర్షవర్ధన్‌రెడ్డికి వారు మద్దతు తెలిపారు. కొల్లాపూర్ అభివృద్ధి చేతలలో చూపిస్తున్న ఎమ్మెల్యే అడుగు జాడలలో నడుస్తామని బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారు అన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ నుండి కాంగ్రెస్‌లోకి వలసలు


బీఎస్పీ నుంచి కాంగ్రెస్‌లోకి చేరుతున్న కొల్లాపూర్ ఇంఛార్జి వెంకటేష్ నాయుడు

**కొల్లాపూర్,నవంబరు6 ప్రభాతవార్త:** కొల్లాపూర్ అసెంబ్లీ బీఎస్పీ ఇంఛార్జి వెంకటేష్‌నాయుడు, జిల్లా మహిళా కన్వీనర్ విద్యరాణి, మాజీ మంత్రి జూపల్లి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం పెంట్లవెల్లి మండల కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ నాగర్‌కర్నూల్ జిల్లా మహిళా కన్వీనర్ విద్యరాణి, కొల్లాపూర్ అసెంబ్లీ ఇంఛార్జి వెంకటేష్ నాయుడులు కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ పార్టీ గెలుపుకు వారు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పెంట్లవెల్లి మండల ప్రస్తుత, మాజీ ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వేడెక్కుతున్న రాజకీయం

- సోమవారం మూడు నామినేషన్లు దాఖలు
- జిల్లాలో భారీగా పట్టుబడ్డ నగదు, బంగారం

**మహబూబ్‌నగర్ బ్యూరో,నవంబరు 06 ప్రభాతవార్త:** రాజకీయం రోజు రోజుకు వేడెక్కుతున్నది. నామినేషన్లకు గడువు ఈనెల 10న ఉండడంతో ముహూర్తాలు చూసుకొని అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. సోమవారం జడ్చర్ల నుండి కాంగ్రెస్ అభ్యర్థి అనిరుధ్‌రెడ్డి, దేవరకద్రలో బీఎస్పీ నుండి సంతోష్‌రెడ్డి, మహబూబ్‌నగర్‌లో స్వతంత్ర అభ్యర్థిగా అంతటి హరిప్రసాద్‌గౌడ్ నామినేషన్లు ఆయా రిటర్నింగ్ కార్యాలయాల్లో సమర్పించారు. కొడంగల్‌లో రేవంత్‌రెడ్డి పెద్ద ఎత్తున ర్యాలీగా వెళ్లి, నామినేషన్ వేశారు. రేపు ముహూర్తం బాగుందని, బిజెపి, టిఆర్ఎస్ అభ్యర్థులు పెద్ద ఎత్తున నామినేషన్ వేసే అవకాశం ఉన్నది. శాసనసభ ఎన్నికలలో భాగంగా 50 వేల రూపాయలకు మించి తీసుకువెళుతున్న నగదు సీజ్‌లో భాగంగా జిల్లాలో ఇప్పటివరకు మూడు కోట్ల 46 లక్షల 1065 రూపాయల నగదు, 24లక్షల 76260 రూపాయల విలువ చేసే ఆభరణాలు మొత్తం కలిపి మూడు కోట్ల70 లక్షల 77,325 రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి. రవినాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో 112 నగదు కేసులు ఉండగా, 5 ఆభరణాలకు కేసులు ఉన్నాయని ఆయన వెల్లడించారు. సీజ్ చేసిన నగదులో ఇప్పటివరకు 110 నగదు కేసులకు సరైన సాధ్యాధారాలు, రుజువులు సమర్పించినందున మూడు కోట్ల, 16 లక్షల 895 రూపాయలను విడిచిపెట్టడం జరిగిందని, అలాగే ఆభరణాలకు సంబంధించి నాలుగు కేసులలో 16 లక్షల 80260 రూపాయల విలువైన ఆభరణాలు విడిచిపెట్టామని, మొత్తం మూడుకోట్ల 32 లక్షల 81155 విలువ కలిగిన నగదు ఆభరణాలను విడుదల చేసినట్లు ఆయన వెల్లడించారు.ఇంకా రెండు కేసులకు సంబంధించి 30 లక్షల 170 రూపాయలు, అలాగే ఒక నగల కేసుకు సంబంధించి ఏడు లక్షల 96 వేల రూపాయల నగదు, ఆభరణాలను విడుదల చేయాల్సిందని, వారు ఇంకా సరైన రుజువులు సమర్పించనందున వాటిని విడుదల చేయలేదని,రుజువులు సమర్పించిన వెంటనే వాటిని విడుదల చేస్తామని ఆయన తెలిపారు.


జడ్చర్లలో నామినేషన్ దాఖలు చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి అనిరుధ్‌రెడ్డి

# కార్యాచరణ ప్రకారమే ముందుకు వెళ్లాలి

- మహబూబ్‌నగర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జి. రవినాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో,నవంబరు6 ప్రభాతవార్త:** ఎన్నికల నోడల్ అధికారులు వారి విధులకు సంబంధించి కార్యాచరణ ప్రణాళిక ప్రకారం ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి జి. రవినాయక్ ఆదేశించారు. సోమవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయం నుండి రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల నోడల్ అధికారులతో ఎన్నికలపై వెబెక్స్ విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆర్ఓలు, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి పోస్టల్ బ్యాలెట్‌పై ఎక్కువగా దృష్టి కేంద్రీకరించాలని, పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి కొత్తగా వచ్చిన ఫారం 12డిపై మరింత దృషినిలపాలని చెప్పారు. ఎన్నికలపై ప్రజలకు అవగాహన కల్పించే నిమిత్తం ఎన్నికల సంఘం నుండి నవంబరు 30న పోలింగ్ నిర్వహించే విషయమై కార్ స్టిక్కర్లు రావడం జరిగిందని, వాటన్నింటిని ఎన్నికలలో పాల్గొనే అధికారులతో పాటు, అన్ని కార్లకు అతికించాలని ఆదేశించారు. అదేవిధంగా ఈ విషయమై అవగాహన నిమిత్తం బ్యాడ్జిలు తెప్పిస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఎప్పటికప్పుడు ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాల్సిందిగా చెప్పారు. ఈనెల 8న అందరు అధికారులతో ప్రత్యక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని,ఇప్పటివరకు ఎన్నికలలో నిర్వహించిన విధులు, ఇంకా చేయాల్సిన వాటిపై క్యాలెండర్ రూపొందించుకోవాలని దాని ప్రకారమే విధులు నిర్వహించాలని కలెక్టర్ అన్నారు. గతంలో నిర్వహించిన నోడల్ అధికారులతో పాటు, కొత్తగా నియమించిన నోడల్ అధికారులతో పాటు కొత్తగా నియమించిన నోడల్ అధికారులు సైతంఎన్నికల నియమ,నిబంధనలు,రూల్స్ ఎప్పటికప్పుడు ఎన్నికల వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకుని వాటన్నింటిని తుచ తప్పకుండా పాటించాలని, వాటిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. జడ్చర్ల రిటర్నింగ్ అధికారి, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్‌రావు, మహబూబ్‌నగర్ రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ అనిల్‌కుమార్, దేవరకద్ర రిటర్నింగ్ అధికారి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్ ఈ విడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.


మాట్లాడుతున్న ఎన్నికల అధికారి రవినాయక్

## అభివృద్ధి,సంక్షేమ పథకాలే బిఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

- బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్‌రెడ్డి

**పాన్‌గల్, నవంబర్6, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా,రైతు సంక్షేమం బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు వారికి ఎమ్మెల్యే మండల పరిధిలోని మాధవరావు పల్లి గ్రామ ఉపసర్పంచ్ రాఘవేందర్ నాయుడు, జిలానీతో పాటు 10 మంది ఇతర పార్టీల నాయకులు,మహ్మదాపూర్ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ యువజన నాయకుడు మధు కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ ఉప సర్పంచ్ బాలరాజు,సంజీవ్,నరేష్,సాగర్, రాజారెడ్డి,సత్యశీలా రెడ్డితో పాటు 100 మంది వివిధ పార్టీల నాయకులు, తెల్లరాలపల్లి తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామారావు తో పాటు 50 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.పార్టీలో ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీదే విజయం సాధిస్తుందన్నారు.గ్రామ గ్రామాన పార్టీ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించి తిరిగి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తామన్నారు.అదేవిధంగా కొల్లాపూర్ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురవేసి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డిని తిరిగి రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాష్ రావు,గౌరారం వెంకట్ రెడ్డి,పానుగల్,వీపనగండ్ల ఎంపీపీలు శ్రీధర్ రెడ్డి,కమలేశ్వర్ రావు,రైతు బంధు మండల కో ఆర్డినేటర్ వెంకటయ్య నాయుడు,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ నాయక్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సోమనాథ్ నాయక్,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాము యాదవ్, నాయకులు నరసింహ నాయుడు,బాబు నాయక్,వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపిటిసిలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.


పార్టీలో చేరిన నాయకులకు కండువా కప్పి ఆవహిస్తున్న ఎమ్మెల్యే బీరం

## మాజీ మంత్రి జూపల్లి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిన సర్పంచ్

**చిన్నంబావి,నవంబరు 06 ప్రభాతవార్త :** మండల పరిధిలోని గూడెం గ్రామ సర్పంచ్, హైకోర్టు అడ్వకేట్ కొల్లాపూర్ ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి అనుచర సర్పంచ్ మామిళ్లపల్లి చక్రవర్తి శనివారం సాయంత్రం మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సర్పంచ్ చక్రవర్తి మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు సర్పంచ్‌గా సాటి అడ్వకేట్‌గా తనను గౌరవించిన దాఖలాలు లేవని, కనీసం ఫోన్ చేసినా ఎత్తడం ఒక అడ్వకేట్‌గా, సర్పంచ్‌గా తనకే ఈ పరిస్థితి ఉంటే, సామాన్య ప్రజలు ఫోన్‌చేస్తే పట్టించుకోని ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి నియోజకవర్గ ప్రజలకు ఎలా న్యాయం చేస్తారని ఆయన అన్నారు. గ్రామంలో అభివృద్ధి నిధుల గురించి, మిషన్ భగీరథ పథకం తాగునీరు గురించి, మిషన్ భగీరథ పథకం తాగునీరు గురించి, మండలంలో చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు గురించి గూడెం, బెక్కెం గ్రామాలకు ఆర్టీసి బస్సు సౌకర్యం గురించి పలుసార్లు తన దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. ప్రజా సమస్యల గురించి నిరాహార దీక్ష చేయడానికి తాను సిద్ధమైతే బెదిరింపులకు పాల్పడి నోరు నొక్కేశారని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో చదువుకున్న విజ్ఞత గల వారిని బెదిరింపులకు గురిచేస్తే ప్రజలు హర్షించరని ప్రజల నుంచి వ్యతిరేకత ఎదురవుతుందని ఆయన అన్నారు.తానుగతఐదు సంవత్సరాలుగా ఎమ్మెల్యే అనుబంధ సభ్యులుగా కొనసాగానని తనను, గ్రామ సమస్యలను పట్టించుకోలేదని అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు విద్యాసాగర్‌రావు, కళ్యాణ్‌రావు, చిదంబరరెడ్డి, ఆకుల వెంకటేష్, బుచ్చన్న పాల్గొన్నారు.



## నేడు శాంతినగర్‌లో రేవంత్‌రెడ్డి ప్రజాగర్జన సభ

### నేడు కాంగ్రెస్ అభ్యర్థి సంపత్‌కుమార్ నామినేషన్

**ఇటిక్యాల,నవంబరు06 ప్రభాతవార్త:** అలంపూర్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థి సంపత్‌కుమార్ 7వ తేదీ మంగళవారం అలంపూర్‌లో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్‌ను దాఖలు చేయనున్నారు. నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు అదేవిధంగా జోగులాంబ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు దాఖలు చేయనున్నట్లు అలంపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి సంపత్‌కుమార్ తెలిపారు.అనంతరం శాంతినగర్‌లో జరిగే ప్రజా గర్జనసభకు పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి హాజరవుతున్నట్లు ప్రజాగర్జన సభకు నియోజకవర్గాలనుండిపెద్దఎత్తున ప్రజలుతరలిరావాలని కుమార్ పిలుపునిచ్చారు.

## గెల్వలాంబ అమ్మవారి ఆశీస్సులతో విజయం సాధిస్తాం..

- బీఫాంతో పూజలు నిర్వహించిన కాంగ్రెస్ అభ్యర్థి వంశీకృష్ణ సతీమణి చిక్కుడు అనురాధా



**వంగూరు, నవంబర్ 6, ప్రభాతవార్త :** అచ్చంపేట కాంగ్రెస్ అభ్యర్థి చిక్కుడు వంశీకృష్ణ సతీమణి, అమ్రాబాద్ జెడ్పీటీసీ అనురాధ వంగూరు గెల్వలాంబ అమ్మవారి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈమేరకు వంశీకృష్ణ అందుకున్న బీఫాంతో అమ్మవారి ఆలయంలో పూజలు చేయించారు. మాతా గెల్వలాంబ ఆశీస్సులతో ముందుకుమ సాగుతున్నామని తెలిపారు. ఈసారి భారీ మెజార్టీ సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు, తమకు ఎల్లప్పుడూ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని వేడుకున్నారు. తమ ఇష్టదైవం అమ్మవారికి పూజలు చేశాకే మిగతా కార్యక్రమాలు చేపడుతామని పేర్కొన్నారు. పూజలో పార్టీ మండలా ధ్యక్షుడు పండిత్‌రావు, ఎంపీటీసీ రమేశ్‌గౌడ్, నాయకులు జనార్ధన్, శివశంకర్, చంద్రశేఖర్, గఫూర్, శ్రీశైలం, పత్యనారాయణ, మోహన్, మల్లేష్, రఫీ, చంద్రయ్య పాల్గొన్నారు.

# పాలమూరును నాశనం చేసింది కాంగ్రెస్సే..!


ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న సీఎం కెసిఆర్





(మొదటిపేజీ తరువాయి భాగం)

బీసీ,ఎస్సీలనాయకత్వాన్ని ఓర్వలుక బీసీలనుతొక్కలని సంజీవరెడ్డి మనువ డుమరోనీలంసంజీవుడు అలంపూర్‌లో కంకణం కట్టుకుని తిరుగుతున్నాడు.

**నారాయణపేట ప్రతినిధి,నవంబరు 6 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలో ఎస్.రాజేందర్‌రెడ్డి అధ్యక్షతన ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా కెసిఆర్ హాజరై మాట్లాడారు. నారాయణపేట ప్రజలు చాలా తెలివివంతమైన వారని ఆలోచన గుణం అధికంగా ఉందని రాజేందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిసిసి రేవంత్‌రెడ్డి 24 గంటల కరెంటు వద్ద అని మూడు నాలుగు గంటలు ఇస్తే సరిపోతుందని అనడం ఎంతవరకు సబబని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ధరణిని తీసివేస్తామన్నారు. ధరణితో ప్రజలకు ఎంత లాభమో క్షుణ్ణంగా వివరించారు. దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా రైతు తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి తనపేరు మీద ఉన్న పట్టా పాస్‌బుక్‌తో తన పుట్టినరోజు పెట్టి ఐదు నిమిషాలలో రిజిస్ట్రేషన్ చేసుకునే సౌకర్యాన్ని ధరణి ద్వారా తీసుకొచ్చామని అలాంటి ధరణిని తీసివేస్తామని ఈ కాంగ్రెస్ దద్దమ్మలు అనడం ఎంతవరకు సమంజసం అని అర్థం చేసుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను అభివృద్ధి చేస్తున్నామని 24 గంటలు ఉచిత కరెంటు షాదీముబారక్, కళ్యాణలక్ష్మి, వికలాంగుల పెన్షన్, వృద్ధుల పెన్షన్, డబుల్ బెడ్‌రూం ఇల్లుపేదలకు ఉచి తంగా బియ్యం పంపిణీతో పాటు జిల్లా కేంద్రంలో కోట్లాది రూపాయలతో అనేక భవనాలను పార్కులను కేటాయించిన ఘనత మన ప్రభుత్వానిది అన్నారు. పేద, మధ్య తరగతి బడుగు, బలహీన వర్గాలకు రెసిడెన్షియల్ స్కూళ్లను అమలు చేస్తున్నామని రాజేందర్‌రెడ్డి బాలికల కొరకు ప్రత్యేక హాస్టల్ నూతనంగా ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందని దానిని ప్రభు త్వం ఏర్పడిన వెంబడి అనుమతులు జారీ చేస్తామని అన్నారు. కులం పిచ్చితో ఒకడు మతం పిచ్చితో మరొకడు తిరుగుతూ ఓట్లకొరకు వచ్చేవారికి తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ప్రజలపై ఉందని అన్నారు.ప్రజా ఆశీర్వాద సభలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్,స్పీకర్ మదుసుదనాచారి,మహబూబ్‌నగర్ ఎంపి మన్నె శ్రీనివాస్ రెడ్డి,మంత్రి నిరంజన్‌రెడ్డి,మక్తల్ నియెజకవర్గ అసెంబ్లీ ఇంచార్జిగా వచ్చిన స్పోర్ట్స్ చైర్మన్ ఆంజనేయులుగౌడ్ తదితరులు సీఎం కేసీఆర్ సభలో పాల్గొన్నారు.

**మక్తల్,నవంబరు 6 ప్రభాతవార్త:** నియోజకవర్గంలో సాగునీటి ప్రాజెక్టులైన భీమా సంఘం భూత్పూర్ రిజర్వాయర్లను త్వరలోనే మొత్తం పూర్తి చేస్తామని అన్నారు. ఆత్మకూర్ రెవెన్యూ డివిజన్‌గా చేస్తామని బోయ వాల్మీకులను ఎస్టీల జాబితాలో చేరుస్తామని ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే గెలిచిన తర్వాత మక్తల్‌కు వచ్చి స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ ఇంటిదగ్గర ఉండి పనులన్ని పూర్తి చేస్తానని అన్నారు. ప్రజలందరూ మరొక్కసారి కారు గుర్తుపై ఓటువేసి చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని గెలిపించాలని అన్నారు. ఆసరా పింఛన్ ఐదు వేలకు పెంచుతారని వారందరికి సన్నబియ్యం ఉచితంగా ఇస్తానని, పనులు చేయించుకోవడంలో ప్రతి ఎమ్మెల్యే హైదరాబాద్‌లో కాలం వెళ్లబుచ్చుతుంటే రామ్మోహన్‌రెడ్డి అర్ధరాత్రి అయినా మక్తల్‌కు రావడం అభివృద్ధిపై ఆయన చూపుతున్న శ్రద్ధకు నిదర్శనమని అందుకు రామ్మోహ్‌రెడ్డిని గత ఎన్నికల్లో కన్నా అధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు.







